క్లుప్తంగా

సామర్థ్యాల పరీక్షకు ఎన్ఏఎస్



హెచ్ఎంల శిక్షణ తరగతిలో మాట్లాడుతున్న ఎంఈఓ వెంకటేశ్వర్లు

కారంచేడు: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల శక్తి, సామర్థ్యాలు పెంపొందించడానికి, ఉపాధ్యాయులు తమ స్థాయిని మరింతగా పెంచుకోవడానికి ఉపయోగపడేలా నేషనల్ అచ్యూమెంట్ సర్వే (ఎన్ఏఎస్)ను నిర్వహించనున్నట్లు ఎంఈఓలు ఎంవీ సత్యన్నారాయణ, మొలబంటి వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం సాయంత్రం మండల కేంద్రమైన కారంచేడు మండల విద్యా వనరుల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎడ్యుకేషన్ అచ్యూమెంట్ సర్వేకు సంబంధించిన శిక్షణ తరగతిలో ఉపాధ్యాయులతో మాట్లాడారు. నవంబర్ 3న మండలంలోని కొన్ని ఎంపిక చేసిన పాఠశాలలో మాత్రమే నిర్వహించే ఈ పరీక్షల్లో 3వ తరగతి వారికి 40 ప్రశ్నలు, 6వ తరగతి వారికి 50 ప్రశ్నలు, 9వ తరగతి వారికి 60 ప్రశ్నలతో ప్రశ్న పత్రాలుంటాయన్నారు. వీటి ద్వారా విద్యార్థుల సామర్థ్యం తెలుసుస్తుందన్నారు. తెలుగు, లెక్కలు, ఇంగ్లిషు సబ్జెక్టుల్లో ఈ పరీక్షలుంటాయన్నారు.

వర్షాభావ పరిస్థితులపై అవగాహన

మార్టూరు: ప్రస్తుత వర్షాభావ పరిస్థితులో ప్రత్యామ్నాయ పంటల గురించి రైతులకు అవగాహన కల్పించడం కోసం మార్టూరులో నేడు రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయాధికారి వీరగంధం కిరణ్ కుమార్ తెలిపారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో నేటి ఉదయం 10 గంటలకు వ్యవసాయ శాస్త్రవేత్తలచే నిర్వహించనున్న సమావేశంలో రైతులు పాల్గొని నీటి ఎద్దడిని తట్టుకునే పలు రకాల పంటల సాగు గురించి రైతులు తెలుసుకోవాల్సిందిగా కోరారు.

ప్రకృతి వ్యవసాయంతో ఆదాయం

చీరాల టౌన్: ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంబించడం వలన రైతులకు సాగు ఖర్చులు తగ్గడంతో పాటు ఆదాయం కలుగుతుందని వ్యవసాయ సలహామండలి చైర్మన్ కె.రమణారెడ్డి సూచించారు. బుధవారం తోటవారిపాలెం పంచాయతీలో ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా క్యారెట్, బీట్‌రూట్, ముల్లంగి పంటలు సాగుచేసుకునే విధానంపై అవగాహన కల్పించారు. సిబ్బంది వెంకటేశ్వర్లు, మంజుల, శిరీష, కవిత, పద్మజ, పావని ఉన్నారు.

ఉపాధి పనుల సంఖ్య పెంచాలి

చీరాల టౌన్: వలసలను నిర్మూలించి కూలీలందరికీ ఉపాధి కల్పించేందుకు పంచాయతీల్లో నిర్వహిస్తున్న ఉపాధి పనులను పెంచి ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించాలని ఎంపీడీవో కె.నేతాజీ సూచించారు. బుధవారం ఈపురుపాలెం పంచాయతీలో సచివాలయాల అడ్మిన్లు, డిజిటల్ అసిస్టెంట్లతో కలిసి ఉపాధి పనుల సంఖ్య పెంపుదలపై సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో కూలి పనులకు వెళ్లే ప్రతి ఒక్కరికీ ఉపాధి అందించేందుకు రూపొందించిన హామీ పథకంలో పనులు ఎక్కువగా గుర్తించి కూలీలకు పనులు కల్పించాలన్నారు. ఫీల్డు అసిస్టెంట్లు, సచివాలయాల ఉద్యోగులు పాల్గొన్నారు.

పేదల కోసం సంక్షేమ పథకాలు

జి.పంగులూరు: ఒక వైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తు, మరో వైపు రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న మన జగనన్నపై రాష్ట్ర ప్రజలు ఎంతో నమ్మకంతో ఉన్నారని ఏపీ శాప్ నెట్ చైర్మన్, అద్దంకి నియోజక వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ బాచిన కృష్ణచైతన్య అన్నారు. పంగులూరు టీటీడీ కల్యాణ మండపంలో బుధవారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ దేశంలో ఎన్నడూ చూడని, ఎక్కడా లేని విధంగా పేద ప్రజల ఆర్థిక స్వావలంబన కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత మన జగనన్నకే సాధ్యం అన్నారు. వైఎస్సార్ సీపీ జిల్లా నాయకులు జంపాని రవి, ఎంపీపీ తేళ్ళ నాగమ్మ, జెడ్పీటీసీ సభ్యులు రాయిని ప్రమీల, మండల కన్వీనర్, మండల ఉపాధ్యక్షులు యర్రం శ్రీనివాసరెడ్డి, మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రాయిణి వెంకటసుబ్బారావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు జాగర్లమూడి వెంకట్రావు, పంగులూరు సొసైటీ అధ్యక్షుడు రావూరి రంగారావు, నాగేశ్వరావు, కోప్షన్ సభ్యులు ఖాశీం, ఎంపీటీసీ రాములు, మండల బీసీ సెల్ కన్వీనర్ చక్రవరం భాస్కర్‌రాజు, మండల నాయకుడు గాదె బ్రహ్మారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



రామకూరులో మాట్లాడుతున్న కృష్ణ చైతన్య

ప్రతిష్ఠ మహోత్సవంలో చైతన్య

అద్దంకి రూరల్: అద్దంకి పట్టణంలోని 20వ వార్డులో బుధవారం శ్రీవెంకటేశ్వరస్వామి శంఖు, చక్ర, నామాలు, శ్రీవారి పాదాల ప్రతిష్ఠ మహోత్సవంలో రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణ చైతన్య పాల్గొని ప్రత్యేక పూజల నిర్వహించారు. మున్సిపల్ కౌన్సిలర్‌లు, స్థానిక నేతలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణచైతన్య

నవరత్నాలతో నవశకానికి నాంది

జి. పంగులూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల పథకాలతో నవ శకానికి నాంది పలికారని బాచిన కృష్ణచైతన్య అన్నారు. రామకూరులో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రతి వర్గానికి ఆర్థిక లబ్ధి చేకురుతుందని తెలిపారు. అడ్డగడ అంజనేయులు, రామాంజమ్మ, రాయిణి వెంకటసుబ్బారావు, మానం రామదాసు, గుంటపల్లి గిరిబాబు, షేక్ జాన్‌భాష్, షేక్ మీరావలి, మిరియాల నాగరాజు, కుంచాల రాగవులు, యంప్రాల చిన్నబుల్లియ్య,పాలపర్తి ఆంజనేయులు పాల్గొన్నారు.

కరణం వెంకటేష్‌కు బాలినేని పరామర్శ



కరణం వెంకటేష్‌ను పరామర్శిస్తున్న బాలినేని, ప్రతాపరెడ్డి, నాయకులు

చీరాల: రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న చీరాల నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కరణం వెంకటేష్‌ను బుధవారం మాజీమంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, సీఎంవో ప్రతాపరెడ్డి, వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి తాడిపత్రి చంద్రశేఖర్, నేతలు పరామర్శించారు. రోడ్డు ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడవద్దని చక్కగా చికిత్స చేయించుకుని ప్రజాక్షేత్రంలోకి రావాలని వెంకటేష్‌కు వారు సూచించారు. వెంకటేష్ తండ్రి, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి హాస్పిటల్ వద్దే ఉండి చికిత్స చేయిస్తున్నారు.

ఎంపీపీ నిధుల మంజూరుకు కృషి

చినగంజాం: మండల పరిధిలోని చినగంజాం 2 సచివాలయం పరిధిలోని ప్రభుత్వ భవనాల ప్రహరీల నిర్మాణానికి, అభివృద్ధి పనులకు ఎంపీపీ నిధుల నుంచి రూ. 10 లక్షలు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని ఎంపీపీ కోమట్ల అంకమ్మరెడ్డి హామీ ఇచ్చారు. ఈమేరకు సోపిరాల గ్రామ ప్రజలు కోరడంతో బుధవారం ఆయన పరిశీలించారు. టీఎస్సార్ ఆంజనేయులు, కుర్రి రామసుబ్బారావు, పర్వతరెడ్డి హరిబాబులు వైస్ ఎంపీపీ తుమ్మలపెంట ప్రసన్నలక్ష్మీ భర్త శ్రీనివాసరావు ద్వారా ఎంపీపీ అంకమ్మరెడ్డిని కలిసి సమస్యను విన్నవించారు. ఎంపీడీఓ కె. స్వరూపరాణి, ఈఓపీఆర్డీ వేణుగోపాలకృష్ణ మూర్తి, పంచాయతీ రాజ్ ఏఈ దాసు, టీడీఎస్ కమీటీ చైర్మన్ టి. శ్రీనివాసరావు, కార్యదర్శి సుబ్బారావు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ మున్న తదితరులు పాల్గొన్నారు.



రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ అంకమ్మరెడ్డి, ఎంపీడీఓ స్వరూపరాణి

టీటీడీ కల్యాణ మండపానికి శంకుస్థాపన



భూమి పూజ చేస్తున్న బ్రహ్మనందరెడ్డి, కమిటీ సభ్యులు

పర్చూరు (చినగంజాం): మండలంలోని నూతలపాడులో రూ. 2.5 కోట్లతో నిర్మాణం తలపెట్టిన టీటీడీ కల్యాణ మండపానికి రాష్ట్ర మార్కెటింగ్ సహకార శాఖ ప్రభుత్వ సలహాదారు బత్తుల బ్రహ్మనందరెడ్డి బుధవారం కమిటీ సభ్యులతో కలిసి భూమి పూజ, శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. టీటీడీ కల్యాణ మండప నిర్మాణానికి రూ. 1.5 కోట్లు, కమిటీ సభ్యులు రూ. 50 లక్షలు, మరో రూ. 50 లక్షలు విలువ చేసే భూమి వెరసి రూ. 2.5 కోట్లతో వైవీ సుబ్బారెడ్డి సహకారంతో నిర్మాణాన్ని చేపట్టారు. కమిటీ అధ్యక్షుడు కుర్రి బాపిరెడ్డి, ఉపాధ్యక్షుడు వల్లభరెడ్డి రామకృష్ణారెడ్డి, కార్యదర్శి భవనం రాజగోపాలరెడ్డి, సంయుక్త కార్యదర్శి మనుబోతు వెంకటరెడ్డి, ట్రెజరర్ కంభంపాటి నరసింహారావు, సభ్యులు ఆకుల సిద్దయ్య, పోలూరి శివారెడ్డి, పమ్మి వెంకటరెడ్డి, వణుకూరి ప్రభాకరరెడ్డి, కంబంపల్లి రాఘవ, యర్రం లక్ష్మారెడ్డి, యర్రం వెంకటరెడ్డి పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు

అద్దంకి రూరల్: నిరుద్యోగులకు ఉపాధి కల్పించటమే ప్రభుత్వ ధ్యేయమని స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి ఈదలాడ తమ్మాజీరావు అన్నారు. బుధవారం అద్దంకి విశ్వబ్రాహ్మణ ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కార కార్యక్రమం నిర్వహించారు. తమ్మాజీరావును సంఘ అధ్యక్షుడు పొన్నపల్లి బ్రహ్మానందం సత్కరించారు. చెన్నుపల్లి శ్రీనివాసచారి, చింతలపూడి వీరయ్య, తువ్వపాటి జనార్ధనచారి, అంగలకుదుటి సాయి, పవన్, గౌతం, బ్రహ్మేశ్వర్ పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో సంపూర్ణ ఆరోగ్యం

బల్లికురవ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా గ్రామాల వారీగా క్యాంపులు ఏర్పాటు చేశారని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్ అద్దంకి వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. బుధవార ఎస్ఎల్ గుడిపాడులో మందులు పంపిణీ చేశారు. బాపట్ల జిల్లా రైతు అధ్యక్షుడు చింతల పేరయ్య, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, సర్పంచ్ పసల అంజలి, ఎంపీడీవో సీహెచ్ కృష్ణ, వైద్యాధికారులు రమీజ్ అహమ్మద్, మమత, రవిప్రకాష్, శేషగిరి పాల్గొన్నారు.



ఎస్ఎల్ గుడిపాడులో కేస్‌షీట్, కిట్ అందజేస్తున్న చైతన్య

చీరాల టౌన్: పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఎంపీడీవో కె.నేతాజీ అన్నారు. బుధవారం పాతచీరాలలోని సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ ఆదేశాల మేరకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పార్టీలోని పలు విభాగాల నాయకులు హాజరయ్యారు. అంకాళరెడ్డి, గవిని శ్రీనివాసరావు, బుర్ల సాంబశివరావు, ఎస్.రాజ్‌కుమార్, కె.రమణారెడ్డి, కేశవులు, బక్కా శివప్రసాద్‌రెడ్డి, ఆజాద్, పోలయ్య, బిట్రా శ్రీను, బి.మురళి, మస్తాన్ పాల్గొన్నారు.

గుండె పరీక్షలతో ఆరోగ్యం పదిలం

బల్లికురవ: షుగరు, బీపీ, ఆయాసం, గుండె దడ, నొప్పి, తల తిరుగుతున్నవారు గుండె పరీక్షలు చేయించుకోవాలని విజయవాడ హెల్ప్ వైద్యశాల వైద్యాధికారి శాయికిరణ్, సతీష్‌బాబు సూచించారు. బుధవారం మండలంలోని కొమ్మినేనివారిపాలెం, చెన్నుపల్లి గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. ఆరోగ్యశ్రీలో ఉచితంగా శస్త్ర చికిత్సలు చేస్తామని వివరించారు. సర్పంచ్‌లు యర్రా శాంతమ్మ, ఏల్చూరి శివపార్వతి పర్యవేక్షించారు.

వేటపాలెం: దేశాయిపేట పంచాయతీ పరిధిలోని సచివాలయం -4లో బుధవారం పరీక్షించిన అనంతరం ఉచితంగా మందులు అందజేశారు. సంపూర్ణ పోషణ స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఎంపీడీఓ రూతమ్మ, వైద్యాధికారి శాంసన్ పాల్గొన్నారు.



చీరాల: మందులు పంపిణీ చేస్తున్న ఎంపీడీఓ నేతాజీ, నాయకులు



కేవీపాలెంలో ఈసీజీ తీస్తున్న వైద్యులు



వేటపాలెంలో మహిళకు మందులు అందజేస్తున్న ఎంపీడీఓ రూతమ్మ

బీఎస్పీ ఇన్‌చార్జ్ నగేష్ బాబు మృతి

పర్చూరు (చినగంజాం): బహుజన సమాజ్ పార్టీ పర్చూరు నియోజక వర్గ ఇన్‌చార్జ్ చుండూరు నగేష్‌బాబు (53) బుధవారం గుండె పోటుతో మృతి చెందారు. భౌతిక కాయాన్ని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు బి. పరంజ్యోతి, బుడంగుంట లక్ష్మీనరసయ్య మాదిగ, కో కన్వీనర్ పల్లెపోగు నాని మాదిగ, దుడ్డు వందనం మాదిగ పాల్గొన్నారు.



చుండూరు నగేష్‌బాబు (ఫైల్)

అద్దంకిలో జాబ్ మేళా రేపు

అద్దంకి రూరల్: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్, జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 27న అద్దంకిలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు అద్దంకి మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగ యువతీయువకులు వినియోగించుకోవాలని కోరారు.

ఘనంగా నాగర్పమ్మ పోతురాజు విగ్రహ ప్రతిష్ఠ

మేదరమెట్ల: కొరిశపాడు మండలంలోని పమిడిపాడులో నాగర్పమ్మ, పోతురాజు స్వాముల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం బుధవారం కన్నుల పండువగా జరిగింది. రావి వారి ఇంటి విలవేల్పు అయిన నాగర్పమ్మ అమ్మవారిని గ్రామంలో కొలువు చేయడం ఎంతో ఆనందంగా ఉందని మండల కన్వీనర్ రావి శ్రీధర్ అన్నారు. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వైభవంగా బతుకమ్మల నిమజ్జనోత్సవం

వేటపాలెం: అణుమల్లిపేట లోగల మహాలక్ష్మమ్మ చెట్టు వద్ద దసరా సందర్భంగా ఏర్పాటు చేసిన బతుకమ్మను బుధవారం ఊరేగింపు నిర్వహించారు. అనంతరం నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ముందుగు బతుక మ్మలకు మహిలు ఆట పాటలతో పూజలు నిర్వహించారు.

ప్రతిష్ఠ వేడుకలకు అంకురార్పణ



అభయాంజనేయ స్వామి ప్రతిమ

బల్లికురవ: మండలంలోని పాతమల్లాయపాలెం బస్టాప్ వద్ద అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ వేడుకలకు బుధవారం అంకురార్పణ చేశారు. పల్నాడు చిలకలూరిపేటలో తయారు చేసిన అభయాంజనేయ విగ్రహాన్ని మేళతాళాలు, డప్పు వాయిద్యాలు గ్రామోత్సవంతో ప్రతిష్ఠించే అరుగు, యాగశాల వద్దకు చేర్చారు. గ్రామంలో ప్రతి ఇంటా ఆంజనేయస్వామికి వార్లు పోసి హారతులు ఇచ్చారు. వైఎస్సార్ సీపీ నాయకుడు ముద్దపాటి చంద్రశేఖర్ దంపతులు, మరో పది జంటలు పూజల్లో పాల్గొన్నాయి.

ఘనంగా షిర్డీ సాయి మహా సమాధి కార్యక్రమం

చినగంజాం: స్థానిక హనుమ సాయి కుటీరంలో వేంచేసియున్న షిర్డీ సాయిబాబా మందిరంలో బుధవారం బాబా మహా సమాధి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉదయం నగర సంకీర్తన, ఉదయం హారతి, ప్రత్యేక పూజలు, అభిషేకాలు భజన కార్యక్రమాలను నిర్వహించారు. మధ్యాహ్న హారతి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్రతి ఇంటికీ కుళాయి ఇవ్వాలి

జి.పంగులూరు: ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి, స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని జల జీవన్ మిషన్ సెంట్రల్ టీం సభ్యులు జగత్ సింగ్ సోది, సిసిర్ బసేర్‌లు కోరారు. బుధవారం ఆరికట్లవారిపాలెం, బూదవాడ, కల్లంవారిపాలెం, కోటపాడు గ్రామాల్లో సెంట్రల్ టీం సభ్యులు పర్యటించారు. గ్రామాల్లో వ్యాధులు రాకుండా ఉండేందుకు గ్రామాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. ఎస్ఎస్ఈ విద్యాసాగర్, అద్దంకి డీఈ శ్రీనివాసులు, మండల ఏఈ శివయ్య, ప్రాజెక్ట్ మేనేజర్ సుదీర్, కిరణ్ కుమార్, మోహన్‌రావు, రవి, కృష్ణారావు, ఎంపీడీఓ రామాంజనేయులు, ఏఈ రాంకుమార్, ఈఓఆర్డీ రాంబాబు పాల్గొన్నారు.

ఘనంగా అమ్మవారి నగరోత్సవం

అద్దంకి రూరల్: దసరా శరన్నవరాత్రులు ముగింపులో భాగంగా బుధవారం రాత్రి అద్దంకిలోని శ్రీచక్రసహిత వాసవికన్యకా పరమేశ్వరీ అమ్మవారి నగరోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఘనంగా జ్వాలాముఖి తెప్పోత్సవం

చీరాల అర్బన్: పట్టణంలోని దండుబాట ప్రాంతంలో వేంచేసియున్న శ్రీ జ్వాలాముఖి అమ్మవారి దేవాలయంలో మంగళవారం రాత్రి తెప్పోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన పడవపై అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఉంచి తెప్పోత్సవాన్ని నిర్వహించారు.